క్లుప్తంగా

కళాశాల అభివృద్ధికి కృషి



ఎంపీ శ్రీధర్‌ను కలిసిన అధ్యాపకులు

కామవరపుకోట : స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం కామవరపుకోట ప్రభుత్వ మోడల్ కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవీంద్రబాబు ఆధ్వర్యంలో అధ్యాపకులు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబుని ఏలూరులోని ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కళాశాల అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా హాస్టల్ సమస్యను పరిష్కరించమని విన్నవించారు. ఎంపీ శ్రీధర్ స్పందిస్తూ వచ్చే జూన్ నెలలో హాస్టల్ ప్రారంభించడంతోపాటు కళాశాల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి.శ్రీనివాసరావు, ధారావతు మల్లేష్, నజ్మా, చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలరాజు పరామర్శ

బుట్టాయగూడెం : పార్టీ కోసం పనిచేసే పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యురాలు చారపు సుజాత భర్త అనారోగ్యంతో ఉండడంతో ఆమెను ఎమ్మెల్యే బాలరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం సాయంత్రం పరామర్శించారు. ఆయన ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ పరంగా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఇద్దరు భక్తులు బుధవారం రూ. 1,59,116 విరాళంగా అందజేశారు. అందులో భాగంగా నూజివీడులోని నెక్స్‌జన్ ఫీడ్ కంపెనీ వారు రూ. 1,08,000, అలాగే వెలగలేరుకు చెందిన టీవీవీ సత్యన్నారాయణ రెడ్డి రూ. 51,116 ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, సూపరింటెండెంట్ రమణరాజు విరాళం బాండ్ పత్రాలను అందించారు. నెక్స్‌జన్ ఫీడ్ కంపెనీ వారు గతంలో పలు దఫాలుగా శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. 1.02 కోట్లను విరాళంగా అందజేశారు. తాజాగా స్వామివారి అంతరాలయం లోపలి గోడలకు గోల్డ్ కోటింగ్ నిమిత్తం రూ. 33 లక్షలను వెచ్చిస్తున్నట్టు తెలిపారు.

మోక్షగుండం వర్ధంతి

కొయ్యలగూడెం : రాజనీతి కోవిదుడు, విశ్వవిఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 61వ వర్ధంతి బుధవారం నిర్వహించారు. కన్నాపురం రోడ్లో ఉన్న పీడబ్ల్యూడీ కార్యాలయంలో ఇరిగేషన్ ఏఈ సీహెచ్ భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రైతు సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరయ్య విగ్రహంతో పాటు కాటన్ దొర, కానూరు లక్ష్మణరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చలివేంద్రం ఏర్పాటు

కొయ్యలగూడెం: వేసవిలో దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థల నిర్వహిస్తున్న సేవలు ప్రశంసనీయమని సర్పంచ్ ముప్పిడి విజయ్ కుమారి పేర్కొన్నారు. బుధవారం గణేష్ సెంటర్లో ఏర్పాటు చేసిన రక్షిత శీతల తాగునీటి చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన శ్రీ గణపతి యువజన సేవా సంఘంను అభినందించారు. శ్రీ గణపతి రామ విలియంహో టైలర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల ప్రారంభం

లింగపాలెం : తోచలకరాయుడుపాలెంలో ఈ ఏడాది కొత్త సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులను గ్రామ ఉపసర్పంచ్ బేతిన మధు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొఠారి మోహనరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఉపాధి పనులకు కూలీల హాజరుశాతం మరింతగా పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు.

జనగణన నిర్ణయంపై హర్షం

కొయ్యలగూడెం : మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ బీసీ కుల గణన చేపట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని మాజీ భట్రాజు కార్పొరేషన్ డైరెక్టర్, పరింపూడి ఎంపీటీసీ చింతా శ్రీదేవి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. జగన్‌ను బీసీలు ఆరాధ్యదైవంగా కొలుస్తారని, ఆయనకు బీసీల పట్ల ఉన్న అభిమానానికి ఈ నిర్ణయం ఒక నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను బీసీ ఓటర్లు మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించి, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి పార్టీకి వెన్నుముకగా నిలుస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.

వ్యాసరచన పోటీలు

లింగపాలెం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బీఆర్ అంబేడ్కర్ జీవితంపై వ్యాసరచన, వక్తృత్వం చిత్రలేఖన పోటీలను నిర్వహించినట్లు ఎంఈవో కె రామారావు తెలిపారు. బుధవారం శింగగూడెం హైస్కూల్‌లో విద్యార్థులకు నిర్వహించిన పోటీలను ఆయన పరిశీలించారు. ఎంఈవో రామారావు మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొన్న 21 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారని, వీరు ఏలూరులో జరిగే పోటీలకు హాజరవుతారని చెప్పారు.

ప్రజల గుండెల్లో నిలిచిన సీఎం జగన్

చింతలపూడి: సంక్షేమ పథకాల అమలుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని నగర పంచాయతీ సచివాలయాల కన్వీనర్ ఎస్.దుర్గారావు అన్నారు. చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు కలిసి వెళ్లి నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు గత ప్రభుత్వానికి జగనన్న ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్ కాంతారావు, నక్కా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. రాఘవాపురం గ్రామంలో మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ వజ్ర కిషోర్, పార్టీ నాయకులు చుండూరి కిషోర్, పొన్నమనేని వెంకటేశ్వరావు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు , వలంటీర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

కామవరపుకోట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పాలన సాధ్యమని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. బుధవారం జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మండలంలో కేఎస్ రామవరం గ్రామ పంచాయతీ నిర్వహించారు. మాజీ సర్పంచ్ బోనాల సీతారత్నం, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



చింతలపూడిలో కరపత్రాలు అందిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



కేఎస్ రామవరంలో లబ్ధిదారులతో ఎంపీపీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ రమేష్

గ్రామ గ్రామాన మానమ్మకం నువ్వే జగన్

లింగపాలెం : ముడిచెర్లలో జగనన్నే మా భవిష్యత్, మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ రావి రమాదేవి ప్రజలకు సంక్షేమ లబ్ధిని వివరించి జగనన్న డోర్ స్టిక్కర్లు అందజేశారు. ఎంపీటీసీ ములంగి హేమ ప్రభాకరెడ్డి, పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలోనూ సంక్షేమ పథకాలు ఏమేరకు అందుతున్నాయనే విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. గృహ యజమానుల అనుమతితో ఇంటికి సీఎం వైస్ జగన్ స్టిక్కర్‌ను అతికించారు. పార్టీ నాయకులు రావి కొండయ్య, అబ్బాయిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

టి.నరసాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వైఎస్సార్‌సీపీ మండల యూత్ నాయకుడు దేవరపల్లి సీతారామ ప్రసాద్ అన్నారు. టి.నరసాపురం పంచాయతీ ముత్యాలమ్మపేటలో బుధవారం సాయంత్రం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ఆయా కుటుంబాలకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మోదుగు సునంద, సచివాలయాల కన్వీనర్ నల్లూరి శ్రీనివాస్, పార్టీ నాయకులు కన్నం సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం రూరల్ : జిల్లెళ్లగూడెం గ్రామంలో ఎంపీటీసీ మిడియం సింగరాజు ఆధ్వర్యంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులకు వివరించారు. అలాగే గ్రామస్థాయిలో సమస్యలను కూడా తెలుసుకున్నారు. కరపత్రాలను అందజేసి స్టిక్కర్లను అంటించారు. నాయకులు కోటం బాబూరావు, గృహసారథులు, కన్వీనర్‌లు, వలంటీర్లు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, 13వ వార్డు కౌన్సిలర్, 5వ సచివాలయ కన్వీనర్ పీపీఎన్ చంద్రరావు అన్నారు. పట్టణంలోని 13వ వార్డు పరిధిలో రామచంద్రపురంలోని గంగానమ్మ గుడి వీధిలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గూర్చి వివరించారు. చంద్రబాబు హయాంలో ఏదైనా పథకం ప్రజలకు అందాలంటే జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వవలసిందేనని నేటి జగన్ ప్రభుత్వంలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రతి పథకం ప్రజల అకౌంట్‌లో నేరుగా జమ చేస్తున్నారని తెలిపారు. ఇంత గొప్ప పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌నే వచ్చే ఎన్నికల్లోనూ గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గూడపాటి రాధాకృష్ణ, ఆర్.శ్రీను, సీహెచ్. రాంబాబు, నాగబాబు, మహాత్మా, బిక్కు, ఆశీర్వాదం, ఎం.సత్యనారాయణ, రవి, వరప్రసాద్, మనీషా, శ్రావణి, శ్యామల, ఉషారాణి, సాయి, రెహ్మాన్, కీర్తి, జగన్నాథ రావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ప్రతిపక్ష పార్టీలు హడావిడి చేస్తు దుష్ప్రచారం చేస్తున్నాయని వాటిని ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. ఎన్నికలు దగ్గర పడినప్పుడు బీసీల వెంట రాజకీయ పార్టీలు వస్తారని అదే జగనన్న అయితే అధికారంలోకి రాగానే బీసీలు తల ఎత్తుకొనేలా చేశాడని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బత్తిని చిన్న, కంచుమర్తి ప్రకాష్, గెద్దాడ రాజు, కందుకూరు నాగు, జహీర్ సుభాని గృహసారథులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఉత్సాహంగా మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మంచులవారిగూడెం, దొరమామిడి, బుట్టాయగూడెం, లక్కుండుగూడెం, అంతర్వేదిగూడెం, తదితర గ్రామాల్లో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీ రావు, సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, మండల సచివాలయాల కన్వీనర్ తెల్లం సింహాచలం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి స్టిక్కర్‌లు అంటించి ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు సర్పంచ్‌లు మడకం రామలక్ష్మి, బన్నే బుచ్చిరాజు, మాల్చి వెంకన్నబాబు, ఉపసర్పంచ్ రేపాకుల చంద్రం, నాయకులు కలగర నాని, చింతపల్లి వెంకటేశ్వరరావు, కారం వెంకట రమణ, అనుపోజు మురళి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ముడిచర్లలో స్టిక్కరింగ్‌లు అందజేస్తున్న సర్పంచ్ రావి రమాదేవి, ఎంపీటీసీ హేమప్రభాకరెడ్డి



జిల్లెళ్లగూడెంలో లబ్ధిదారుడికి కరపత్రాన్ని అందిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



జంగారెడ్డిగూడెంలో సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తున్న చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి



మంచులవారిగూడెంలో జగనన్న డోర్ స్టిక్కర్‌లు ఇంటి గోడకు అతికిస్తున్న దృశ్యం

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ లబ్ధి

కొయ్యలగూడెం : అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లోనూ ప్రజలు ముఖ్యమంత్రిని చేయడం ఖాయమని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంజిమాల రామారావు ఆధ్వర్యంలో ఈబీసీ నేస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1823 మందికి రూ. 2,73,45,000 సొమ్ము లబ్ధిదారులకు అందుతుందన్నారు. ఒక్క కొయ్యలగూడెంలోనే 433 మందికి రూ. 64,95,000 లబ్ధి చేయకూరుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అందుతున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు పచ్చకామెర్లతో బాధపడుతున్నారని బాలరాజు ఎద్దేవా చేశారు. ఎవరేమీ అనుకున్నా ఎన్ని కుతంత్రాలు పన్నినా వచ్చే ఎన్నికల్లో 175 సీట్లలోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. పోలవరం మండలంలో 98 మందికి రూ. 14.70లక్షలు, బుట్టాయిగూడెం మండలంలో 189 మందికి రూ. 28.35 లక్షలు, జీలుగుమిల్లిలో 246 మందికి రూ. 36.90లక్షలు, కుక్కునూరులో 280 మందికి రూ.42 లక్షలు, వేలేరుపాడులో 87 మందికి రూ. 12.30 లక్షలు, టి.నరసాపురంలో 495 మందికి రూ.74, 25 లక్షలు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, అతీరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కర్ రావు, ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణప్రసాద్, ఏపీఎం సుబ్రహ్మణ్యం, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కొయ్యలగూడెంలో ఈబీసీ నేస్తం చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

విషపూరిత వ్యర్థాలతో బెంబేలు



గుణ్ణంపల్లిలోని పోలవరం కుడి కాలువ గట్టుపై పడవేసిన విషపూరిత వ్యర్థాలు కలిగిన డ్రమ్ములు



విషపూరితమైన వ్యర్థాలు కలిగిన సంచులు

- గుణ్ణంపల్లి వద్ద పోలవరం కుడి కాలువ గట్టుపై పడవేస్తున్న విషపూరిత వ్యర్థాలు
- భయాందోళనలో గ్రామస్తులు

ద్వారకాతిరుమల: మండలంలోని గుణ్ణంపల్లిలో పోలవరం కుడి ప్రధాన కాలువ గట్టుపై విషపూరిత వ్యర్థాలు కలకలం రేపుతున్నాయి. కొన్ని పరిశ్రమల నుంచి వీటిని తీసుకొచ్చి ఇక్కడ పడవేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. వీటి వల్ల ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని గ్రామస్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం. దూబచర్ల తదితర ప్రాంతాల్లోని కెమికల్ పరిశ్రమల నుంచి విడుదలయ్యే విషపూరిత వ్యర్థాలను కొందరు వ్యక్తులు అర్ధరాత్రి సమయాల్లో డ్రమ్ములు, సంచులతో తీసుకొచ్చి కాలువ గట్టుపై (పాయింట్ నెంబర్ 76 నుంచి 79 మధ్య) పడవేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఈ వ్యర్థాలను తీసుకొచ్చిన ఒక వాహనం విద్యుత్ వైర్లకు తగలడంతో, అవి తెగిపడ్డాయి. దాంతో ఆరోజంతా గుణ్ణంపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అలాగే మంచి నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ విషపూరిత వ్యర్థాలు వల్ల ఏం ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. అంతా బిక్కుబిక్కుమంటున్నారు. విషపూరిత వ్యర్థాలు కలిగిన డ్రమ్ములపై ఉన్న లేబుల్స్ ఆధారంగా వాటిని ఇక్కడ పడవేస్తున్న పరిశ్రమలను గుర్తించి, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

వేలేరుపాడు : ఇటీవల జరిగిన భారీ అగ్ని ప్రమాదాల్లో నిరాశ్రయులైన కన్నాయిగుట్ట, టేకురు గిరిజన గ్రామాల్లోని 32 బాధిత కుటుంబాలకు బుధవారం అలెర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సహాయం అందజేసింది. బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆదివాసీ మహాసభ టీమ్ సభ్యులు మోతుకు రాంబాబు కోరడంతో అలెర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు స్పందించి సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు టార్పలిన్లు, నిత్యావసర వస్తువులు, సరుకులు అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ.3500 విలువ గల వస్తువులను తహసీల్దార్ చల్లన్న దొర, సర్పంచ్‌లు కట్టి ఉదయ్ కిరణ్, సోడే విజయ, ఎంపీటీసీ రత్తమ్మ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ఆదివాసీ మహా సభ టీమ్ సభ్యులు మీడియం వెంకటస్వామి, కారం వెంకటేష్ అలెర్ట్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు యాకూబ్, రాంబాబు, వెంకటేష్, వలంటీర్లు పాల్గొన్నారు.



అగ్నిప్రమాద బాధితులకు సహాయాన్ని అందిస్తున్న అలెర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

లింగపాలెం : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. అన్నపనేనివారిగూడెం సచివాలయ పరిధిలోని గణపవారిగూడెంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎలీజా, సర్పంచ్ దొడ్డిగర్ల రవీంద్ర, పార్టీ నాయకులతో కలసి గ్రామంలో ఇంటింటికీ పర్యటించారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, ఇంకా పథకాలకు ఎవరైనా అర్హులు ఉన్నారా అనే విషయాలను నేరుగా ప్రజలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న మంచిపేరు తట్టుకోలేక టీడీపీ పచ్చమీడియాను అడ్డం పెట్టుకుని దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. చంద్రబాబు కల్లబొల్లి మాటలు వినే ప్రసక్తే లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మండలపు సాయిబాబు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయాల ఇన్‌చార్జి అన్నపనేని శాంతరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ కుప్పాల రామకృష్ణ, పార్టీ నాయకులు రావి కొండయ్య, మండలపు నరసింహారావు, కె.ఆనంద్, మేకల రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. నరసన్నపాలెంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు తెలిపారు.

అన్ని విధాలా అండగా ఉంటా

జంగారెడ్డిగూడెం రూరల్ : ఇటీవల హత్యకు గురైన మండలంలోని మైసన్నగూడెంకు చెందిన తోణం శివ కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా హామీ ఇచ్చారు. బుధవారం మైసన్నగూడెంలో బాధితులను ఎమ్మెల్యే ఎలీజా పరామర్శించారు. హత్య ఘటన గురించి తెలుసుకుని ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. హత్య ఘటనలో తల్లిదండ్రులను కోల్పోయి దాడిలో గాయపడ్డ బాలుడు మంగరాజుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చికిత్స చేయిస్తామని, ఇంటి స్థలాలు ఇప్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే విద్యుత్ షాక్‌తో ఇంటి వద్దే చికిత్స పొందుతూ తన అన్న శివ మృతిని జీర్ణించుకోలేక మృతి చెందిన గంగాధరరావు కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. అతని కుటుంబానికి ఇంటి స్థలం ఇప్పిస్తామని ఎమ్మెల్యే ఎలీజా హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, నాయకులు సింగుదాసు రాము, జుజ్జూరి సత్యనారాయణ, వల్లూరి శ్రీకాంత్, పిల్లి చంటియ్య, పాడుదోలు రమేష్ పాల్గొన్నారు.



గణపవారిగూడెంలో ఓ వృద్ధురాలి సమస్య తెలుసుకుంటున్న చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా

రేపటి నుంచి ప్రచార భేరి యాత్రలు

జంగారెడ్డిగూడెం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈనెల 14 నుంచి 30 వరకు ప్రచార భేరి యాత్రలు నిర్వహిస్తున్నట్లు సీపీఎం , సీపీఐ నాయకులు తెలిపారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల ప్రచారభేరి యాత్రల సన్నాహ సమావేశం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యులు బాడిన రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య పాల్గొని మాట్లాడారు. దేశ పరిరక్షణ ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం సీపీఎం, సీపీఐలు కలిసి పని చేస్తున్నాయని, దీనిలో భాగంగా ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ ప్రచార యాత్రలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ యాత్రలో కమ్యూనిస్టు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రకటన

ఎస్.వి. సత్యనారాయణ

పెండింగ్ కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్‌లే మార్గం

చింతలపూడి : పెండింగ్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్‌అదాలత్‌లు చక్కటి మార్గమని ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్‌కుమార్ సూచించారు. స్థానిక కోర్టు వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మే 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బీఎస్ఎన్ఎల్ రికవరీ కేసులు, కుటుంబ తగాదా కేసులు పరిష్కారం చేసుకోవచ్చునని తెలిపారు. చిన్న, చిన్న తగాదాలను రాజీ చేసుకుని కక్షలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో శాంతిని నెలకొల్పడానికి సహకరించాలని కోరారు. కోర్టుల్లో కేసుల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, న్యాయవాదులు కక్షిదారులకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలన్నారు. సమాచారం కోసం దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌లను, కోర్టు సిబ్బందిని సంప్రదించాలని జడ్జి పి.పరేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

అత్యాచారయత్నంపై కేసు నమోదు

ద్వారకాతిరుమల: ఒక మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడని ఓ వ్యక్తిపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై టి.సుధీర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఐఎస్.రామానుజాపురానికి చెందిన వివాహిత ముమ్మిడి వెంకటలక్ష్మి ఈనెల 10న ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో, అదే గ్రామానికి చెందిన ఉడతా నరసింహ ఇంట్లోకి ప్రవేశించి, ఆమెపై అత్యాచాచయత్నం చేశాడు. దీనిపై బాధితురాలు బుధవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.